# — నాటకం —

✵

* రచన: శ్రీ ఆడారి వెంకటరమణ *

పేరుమోసిన ప్రఖ్యాత నటుడు గోపాలం ఎటువంటి పాత్రనయినా చదివి పూర్తిగా అర్థం చేసుకొని ఆ పాత్రలో జీవించడం అతనికి వెన్నతో పెట్టిన విద్య.

అతని నాటకాలు చూసే జనం తెగమెచ్చుకుంటున్నారంటే కారణం లేక పోలేదు. గోపాలం భార్యకూడా గొప్పనటి దానికితోడు మరకతార్లగు. డెల్లో తొలకరి జల్లులు కురిపించే అందగత్తె సిగ్గుపడక అందరి అభిప్రాయాల్ని ఓసిగ్గానిని మూటగట్టుకుంటుంది కూడా.

నర్మద వయసేం తక్కువది కాదు అయినా పదహారేళ్ళ పిల్ల వుందని చాలా మందికి తెలియని విషయం. నర్మదకు తగిన శిక్షణ నాటకాల్లో ఇచ్చాడు గోపాలం నర్మదను ఎక్కడనుండో లేపుకొచ్చాడనే వదంతులుకూడా వున్నాయి. వూర్లో నర్మదకూడా అంత అమాయకురాలేంకాదట! ఇవన్నీ పుకార్లేనుమా! లోగుట్టు పెరుమాళ్ళకెరుక.

ఇద్దరి మనసుల్లోనూ ఎలావున్నా చూసిన వారికిమటుకు అన్యోన్యదంపతుల్లా దర్శన మిస్తారు ఆంధ్రదేశంలో పలు ప్రాంతాల్లో వీద్దరూ కలిసి ఎన్నో నాటకాలు ప్రదర్శించి అంతర ఖ్యాతితోపాటు ఎన్నో బహుమతులనుకూడా అందుకున్నారు. వీరి గురించి ఫోటోలువేసి మరీ ప్రచురించాయి పత్రికలు వీళ్ళు చేసిన ఇంటర్వ్యూలో బైటపడింది పదహారేళ్ళ కూతురు విజయ ఉన్నట్లు. ఇంటర్వ్యూలో చివరి ప్రశ్నకు సమాధానంగా తమ చిరునామాకూడా ఇచ్చారు

బ్రహ్మాండమయిన నాటకాలపిచ్చి అప్పారావుకు. ఆ కుటుంబం గురించి పత్రికలో చదివాడు విజయ గురించి చదివి కిశోర్‌కి సరిపోయే వయసనిపించింది ఎలాగయినా గోపాలంతో వియ్యమందడం మహానందకర విషయం అని ఉబ్బిపోయాడు. వెంటనే ఉత్తరంకూడా రాసేశాడు మీ విజయను తాని కట్నం లేకుండా మా కిశోర్‌కి చేసుకుంటాం అని. కావాలంటే ఆంతో ఇంతో ఆడపిల్లకి కట్న రూపంలో ఇచ్చుకుంటామని. ఇంత వెర్రిబాగులతోదేం అని ఆశ్చర్యపోకండి! అతని నాటకాల పిచ్చి అంతటిది.

పది రోజులు పోయాక గోపాలంనుండి ఉత్తరంవచ్చింది. తొందరగా మాట్లాడుకుందాం ఓసారి విశాఖరండని. పని గట్టుకొని విశాఖలో వాలాడు అప్పారావు.

ఉన్న నాటకాల అనుభవాన్ని చూపించి పాతికవేలదాకా రాబట్టే ప్రయత్నం చేసారు గోపాలం దంపతులు అప్పారావు నర్మద అందాన్ని చూపుల్తో తాగేస్తూ. బాగుండదని ఆమె చెప్పిన మాటలకు "ఊ" కొట్టేసాడు.

"పదో తారీఖున పరీక్షరాసి వస్తుంది అమ్మాయి. పదిహేనుకి అబ్బాయితో కలిసిరండి. పెళ్ళిచూపులు తతంగ జరిపించేద్దాం" అన్నాడు గోపాలం.


"దానికేం భాగ్యం!" అంటూ సంచినెగ్గొట్టుకొని బయల్దేరాడప్పారావు.

రావలసిన పదిహేనొచ్చేసింది. ఆలస్యం చేయ్యకుండా అనినమాటతప్పకుండా పుత్రసమేతుడై బయల్దేరాడు అప్పారావు. గోపాలం ఇల్లు సమీపిస్తుంటే అప్పారావు "ముందునడబాబూ" అంటూ ముందుకు నెట్టాడు. చిరాకు పడుతూనే విజయను గురించి వూహించుకుంటూ ఉల్లాసంగా అడుగువేస్తున్నాడు కిశోర్.

కొంచెం గట్టిగానే మాటలు వినిపిస్తున్నాయి

"ఏ అభాగ్యురాలా నీ పెంపకంలోనే దాన్ని ఇలా తయారుచేసావ్. మన యింటా వంటా లేవని చదువుకని పట్నం పంపావ్. స్వాతంత్ర్యం కావాల్సినంత ఉందిగదా అని అది ఎవడితోనో తైతక్కలాడి మనల్ని పాతాళానికి తొక్కేసే అంత పాపాన్ని మోసుకొచ్చింది. దాని కడుపులో పెరుగుతున్న పాపాత్ముడు ఎవరివాడో అడగవే." గదమాయిస్తున్నాడు గోపాలం.

"ఏమండీ! దానికి తల్లిదండ్రులమయిన మనమే దాన్ని నేనెత్తి చూపితే అటింకేంకావాలంటే గుండెపగిలి ఇప్పటికే సగం చచ్చింది. దాన్నేమనకండి మనకు దక్కకుండా చేస్తారు ఇలాంటివి ఈ రోజుల్లో సర్వసామాన్యమయి పోయాయండి. గుట్టుచప్పుడు కాకుండా ఏ డాక్టరిదగ్గరికో వెళ్ళి..." వేడుకొంటోంది నర్మద.




## "శ్రీ రామాంజనేయ యుద్ధం"

రావణుని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన శ్రీరాముడు ప్రజలకు అభయహస్తమిస్తాడు. నరులు, వానరులు, మునులు, దేవతలు, బంధుమిత్రులు, భక్తులు తిలకించి పులకించిన రామపట్టాభిషేక మహోత్సవ ఘట్టంలో పట్టాభిరామునిగా అభినయరాముడు పద్మశ్రీ యస్. టి. రామారావు కనిపించి అభిమానులకు ఆనందము కలిగిస్తాడు.

పట్టాభిషేక సమయాన సీతమ్మవారు యిచ్చిన రత్నాలహారంలోని రత్నాలను ఆంజనేయుడు కొరికి పారేస్తుంటే అందరికీ కోపం వస్తుంది. ఆ రత్నాలలో తన రాముడు లేడనీ, తన హృదయంలోనే రాముని దివ్య మంగళ రూపాన్ని ఆంజనేయుడు ప్రదర్శిస్తాడు. అంతటి ప్రభువు శ్రీరామునికీ, ఇంతటి భక్తుడు ఆంజనేయునికీ యయాతి వలన వైరం సంభవిస్తుంది. శ్రీరామునికి ఆంజనేయునికి సంధి చేయవలసినదిగా సుగ్రీవుడు అంగదుడిని రాయబారం పంపుతాడు. రామనామ గానం చేస్తూ వచ్చిన అంగదుడి విన్నపాలు నీటిపాలు అవుతాయి. యుద్ధం తథ్యమని తేలిపోతుంది

అధికవ్యయంతో రూపొందిన శ్రీరాముని సభా మందిరములో చిత్రీకరించిన ఈ సన్నివేశాలు శ్రీ లక్ష్మీ నారాయణ ఫిలింస్ వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "శ్రీ రామాంజనేయ యుద్ధం"లో ప్రధాన ఘట్టాలు.

'సంపూర్ణ రామాయణం' చిత్రంతో ఆదర్శదర్శకుడిగా ఖ్యాతి సంపాదించిన బాపు తన అనుభవాన్నంతా రంగరించి తెలుగువారి మహత్తర కళాఖండముగా 'శ్రీ రామాంజనేయ యుద్ధం' చిత్రానికి తుది మెరుగులు దిద్దుతున్నారు.

వాల్మీకి సృష్టించిన పవిత్రమూర్తి శ్రీరాముని పాత్రకి పద్మశ్రీ యన్. టి. రామారావు సజీవ రూపకల్పన చేయడం, తన ప్రభువుతోనే యుద్ధానికి దిగిన ఆంజనేయుని పాత్రలో 'ఆసియాశ్రీ' అర్జా జనార్ధనరావు జీవించడము, శ్రీరాముని అర్ధాంగి సీతగా దక్షిణ భారత దేశంలోని అందాల నటి శ్రీమతి బి. సరోజాదేవి నటించడము ఈ చిత్రంలో విశేషాలు.

ఇతర నటులు: కాంతారావు, ధూళిపాళ, ముక్కామల, శ్రీధర్, కాశీనాథ్ తాతా, సి. హెచ్. కృష్ణమూర్తి, నాగరాజా, పి. జె. శర్మ, డా॥ రమేష్, అశోక్ కుమార్, జయంతి, రాజశ్రీ, జయమాలిని, హేమలత.

సాంకేతిక వర్గం: మాటలు, పద్యాలు— గబ్బిట వెంకటరావు; పాటలు- నారాయణరెడ్డి, కొసరాజు దాశరథి, గబ్బిట వెంకటరావు; సంగీతం- కె.వి. మహాదేవన్; కళ- ఏ. కె. శేఖర్; ఛాయ - కె. వి. యస్. ప్రసాద్.

తెలుగు ప్రేక్షకులకు భక్తిని రక్తిని, ముక్తిని అందించే 'శ్రీ రామాంజనేయ యుద్ధం' చిత్రానికి పోట్లూరి వెంకట నారాయణరావు, యన్. ఎస్. మూర్తి నిర్మాతలు.

---

"ఛీ...నోర్మూయ్ పాపిష్టివానా...." ఇంకా ఏదో అంటున్నాడు గోపాలం.

"నాన్నా! విన్నావుగా కదులు ఇక్కడ్నించిముందు' అన్నాడు కిశోర్. ఆశ్చర్యపోయి వాళ్ళ మాటల్నే వింటున్న అప్పారావు ఉలిక్కిపడ్డాడు. కలో నిజమో తేల్చుకోకుండానే కిశోర్ వెంట నడిచాడు

"ఏం నాన్నా నేను నీకేం అపకారంచేసాను. ఇటువంటి నంబదాన్ని అంటగట్టడానికి చూస్తున్నావు!" అన్నాడు కిశోర్ బాధగా.

"ఒరేయ్! బాబూ! నువ్వువాలా అదృష్టవంతుడివిరా ఎదీ కాకముందే రంగుబైటపడింది. నీకు చాలా అన్యాయం చేసేద్దుంరా'' అంటూ విలపిస్తూ బస్‌లో కూర్చున్నాడు. ప్రక్కనే కిశోర్ చతికిలబడ్డాడు బాధగా. అసలు విషయం గోపాలం. నర్మద కొత్తనాటకాన్ని ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిస్తే అప్పారావుకూ, కిశోర్‌కూ ఈ కథ ముగింపు ఇంకోలా ఉండేదేమో!